




ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రాముడు

ఆదోని.. ఎవరికి అడ్డా..?

- వైసిపిలో తిరుగులేని నేతగా సిట్టింగ్ ఎమ్మెల్యే
- టిడిపిలో త్రిముఖ పోరుతో టికెట్ ఎవరికి దక్కేనో..?
- ప్రజాసమస్యలపై వామపక్షాల పోరాటం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని నియోజకవర్గంలో రాజకీయ సమీకరణకు వేగంగా మారుతున్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి, టిడిపి, జనసేన అభ్యర్థులు 'మేమంటే... మేము' అంటూ ప్రచారం మొదలు పెట్టి జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. వామపక్షాలు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నాయి. 2024 ఎన్నికల్లో ఆదోని గడ్డ ఎవరికి అడ్డాగా మారుతుందో వేచి చూడాల్సిందే మరి.

వైసిపి నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వైసిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'గడపగడప మన ప్రభుత్వం'లో ప్రతి ఇంటి ముందు వాలిపోతున్నారు. పార్టీలో అసంతృప్తిగా ఉన్న నాయకులు ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరు బయటకు వస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ప్రచారానికి తెర లేపారు. వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరించిన బసాపురం శ్రీకాంత్ రెడ్డి బయటకొచ్చి ఆర్‌సిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎదిగారు. ప్రస్తుత కౌన్సిలర్ భర్త, వంశీ చైతన్య హాస్పిటల్ అధినేత రమేష్ యాదవ్ ఇప్పటికే జనసేనలో చేరారు. ప్రస్తుతం మరో కౌన్సిలర్ భర్త స్థానిక నేతలపై నమ్మకం లేదని, వ్యక్తిగతంగా బయటకు పొక్కకుండా విమర్శలు చేస్తున్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి అభిమానంపై పార్టీలో కొనసాగుతున్నానని చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వాస్పత్రులు, కెడిసిసి బ్యాంకు, మెడికల్ కళాశాల, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, సంతేకుడ్లూరు గ్రామం వద్ద ఎస్ఎస్‌సి ట్యాంకు నిర్మాణం, నాడు-నేడు ద్వారా అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల పునర్నిర్మాణంలాంటి కార్యక్రమాలే వైసిపిని గెలిపిస్తాయని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఎలాగైనా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలవాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

టిడిపిలో ఎవరికి వారే.. యమునా తీరే...

టిడిపిలో సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, సోదరుడు ఉమాపతి నాయుడు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ నెల రోజుల పాటు పట్టువదలకుండా దీక్షలు చేపట్టారు. ఆందోళనలు మాత్రం పోటాపోటీగా వేర్వేరుగా జరిగాయి. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరె భాస్కర్ రెడ్డి, ఎపి ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. టిడిపి బరిలోకి పాత అభ్యర్థులను కాకుండా కొత్త ముఖం పోటీలో దింపేందుకు అధిష్టానం కూడా ఆలోచిస్తున్నట్లు సమాచారం. తెలుగు తమ్ముళ్లలో ఉన్న విభేదాలు ఎన్నికల నేపథ్యంలో ఏ మేరకు నష్టం కలిగిస్తాయో అన్న ఆందోళనలను అధిష్టానంతో పాటు క్యాడర్ సీనియర్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. విభేదాల నడుమ టికెట్ ఎవరికీ ఇచ్చినా గెలుపునకు కృషి చేయకపోగా ఓటమికే ఎక్కువ శ్రమిస్తారనే వార్తలు కూడా బలంగా వినిపిస్తున్నాయి.

జనసేన పార్టీ అభ్యర్థికి టికెట్ వచ్చేనా..? : ఈసారి టిడిపితో కలిసి పోటీ వెళ్తున్నామని జనసేన అధినేత పవన్ ఇప్పటికే ప్రకటించారు. జనసేన టికెట్ ఆదోని ఇన్‌ఛార్జీ మల్లప్పకు వస్తుందా అని, వచ్చినా స్థానిక నాయకులు సహకరిస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానిక నాయకులు అధికార పార్టీపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు.

పోరుబాటన వామపక్షాలు : ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల్లో ఉంటున్న వామపక్ష నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈసారి ఎలాగైనా ఆదోని నుంచిపోటీ చేయవచ్చని వామపక్ష నాయకులు సిద్ధమవుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. ప్రజల పక్షాన నిరంతరం పాలకులలోపాలను ప్రశ్నించడంలో ముందున్నారు.

కాంగ్రెస్‌లోనే రెండు గ్రూపులు : చరిత్ర కలిగిన కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోయింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బోయ నీలకంఠప్ప, మాజీ కౌన్సిలర్ దిలీప్ ధోకా, మరో గ్రూపు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ దేవిశెట్టి ప్రకాష్ ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుల జయంతి, వర్ధంతి జరుపుతూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ప్రధాన పార్టీ టికెట్ ఆశిస్తున్న శ్రీకాంత్ రెడ్డి : రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎసి శ్రీకాంత్ రెడ్డి వైసిపిలో ఇమడలేక బయటకొచ్చి సందట్లో సడేమియా అన్న చందంగా సీటు కోసం ప్రయత్నాలు చేపట్టినట్లు సమాచారం. పికె టీం పర్యటనలో భాగంగా శ్రీకాంత్ రెడ్డిని కూడా విచారించినట్లు తెలిసింది. ఆయన ప్రజాదరణపై ఆరా తీసినట్లు సమాచారం. నికర జలాల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం ఇతర ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమ బాట పట్టిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో సత్తా చాటేందుకు జనక్షేత్రంలోకి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ఆదోనిలో ముస్లిం, మైనార్టీ ఓట్లే అధికం : నియోజకవర్గంలో అత్యధిక జనాభా ఉన్న ముస్లిం, మైనార్టీలకు టికెట్ ఇస్తే కర్నూలు పార్లమెంటరీ ముస్లిం, మైనార్టీ సెల్ అధ్యక్షులు, టిడిపి నాయకులు సయ్యద్ అప్సర్ బాష పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. 2011 జనాభా లెక్కల ప్రకారం 55,590 మంది ముస్లిం, మైనార్టీ ఓట్లు ఉన్నాయి. ఇప్పటివరకు ప్రధాన పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టారని, ఈసారి ఎలాగైనా ముస్లిం, మైనారిటీకి టికెట్ ఇస్తే సత్తా ఏంటో చూపిస్తామని పలువురు చెబుతున్నారు. మరోపక్క పలు సామాజిక వర్గాలకు అవకాశం ఇవ్వాలని పట్టుదలతో ప్రయత్నాలను చేస్తున్నట్లు సమాచారం.



విద్యుత్ చార్జీలను తగ్గించాలి

- విద్యుత్ భవన్ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇందన సర్దుబాటు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తక్షణమే తగ్గించాలని కోరుతూ సిపిఎం నగరకమిటి ఆధ్వర్యంలో విద్యుత్ భవనం ముందు సోమవారం ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాజనేయులు, పిఎస్.రాధాకృష్ణ ,నగరకార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ అధికారంలోకొస్తే కరెంటు చార్జీలు పెంచెనని చెప్పిన సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరుసార్లు కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.వందల కోట్ల భారాలు వేశాడని విమర్శించారు. ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో 2014-15 నుండి 2018-19 సంవత్సరంలో యూనిట్‌కు ఏడు పైసలు 18 నెలలపాటు వసూలు చేశారని, 2020-21 సంవత్సరంలో వాడిన కరెంటుకు ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో యూనిట్ కి 23 పైసలు చొప్పున పెంచారని, మళ్లీ ఈ సంవత్సరం ఏప్రిల్ మే జూన్ నెలలో వాడిన కరెంటుకు ఇంధనసర్దుబాటు చార్జి పేరుతో యూనిట్‌కు 40 పైసల చొప్పున కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్య అనివిమర్శించారు. ఒక వినియోగదారుడు కాల్చిన యూనిట్ చార్జీలు రూ.125 అయితే కష్టం చార్జీలు, మూడు సర్దుబాటు చార్జీలు కలిపి రూ.395 అవుతుందని, మొత్తం బిల్లు రూ.519 అని, కాల్చిన కరెంటు రేటు కంటే ప్రభుత్వం అదనంగా వేసిన భారాలే మోయలేనంతగా ఉన్నాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు త్రిబుల్ షాక్ ఇచ్చిందని విమర్శించారు. ఈ భారాల వల్ల కర్నూలు జిల్లాలో ప్రజానీకానికి రూ.10 కోట్ల భారం పడుతుందని తెలిపారు. ప్రజలు సర్దుకుని చార్జీలను కట్టుకుంటూ పోతే రాబోయే కాలం కరెంటు బటన్ నొక్కడం కూడా చేతగాని పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుందని అన్నారు. అందుకోసం ప్రజలు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2022లో తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని పద్ధతుల్లో జగన్మోహన్ రెడ్డి తూచా తప్పకుండా మోడీ చెప్పిన విధానాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా కరెంటు చార్జీలు పెంచడానికి సుముఖత వ్యక్తం చేయని పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మాత్రం జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారాన్ని వేస్తున్నారన్నారు. ఇలాంటి పద్ధతులు మార్చుకోకపోతే ప్రజలను సమీకరించి మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు. సిపిఎం నాయకులు సి.గురుశేఖర్, సియచ్.సాయిబాబా, కె.సుధాకరప్ప, అర్.నరసిహులు, అబ్దుల్లా విజయ్, రామకృష్ణ, కె.ప్రభాకర్, కృష్ణ, బి.రాధాకృష్ణ ,యేసు, జమ్మన్న, మహిముద్, హుసేన్, వలి, కుమార్, మురళి ,చలపతి, భాస్కర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

హింస లేని ఉత్సవం జరగాలి

- సాంప్రదాయ ముసుగులో అహింసకు తావివ్వద్దు
- కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణ కాంత్

ప్రజాశక్తి - హోళగుంద

దేవరగట్టులో హింస లేని ఉత్సవం జరుపుకోవడానికి ప్రజలు, భక్తులు ముందుకు రావాలని, సంప్రదాయ ముసుగులో అహింసకు తావు ఇవ్వవద్దని కలెక్టర్ డాక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. సోమవారం హోళగుంద మండలం నెరణికి, నెరణికి తండా, కొత్తపేట కొండ గుహల్లో వెలసిన శ్రీమాల మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పలు శాఖల అధికారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో దేవరగట్టు ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈఏడాది పోలీసు బలగాలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. దేవరగట్టు ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు రింగ్ కర్రెలను తీసుకు రావద్దని సూచించారు. రింగ్ కర్రల వల్ల ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు తోపులాట జరిగినప్పుడు గాయాల పాలయ్యే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. గతంలో దేవరగట్టు కొండ ప్రాంతం కావడంతో విద్యుత్ సౌకర్యం లేకపోవడం, జంతువుల భారీ నుంచి రక్షణ కోసం డ్యూటీలను, రింగ్ కర్రెలను భక్తులు రక్షణ కోసం ఉపయోగించుకునేవారని తెలిపారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని, ఎక్కడ చూసినా విద్యుత్ దీపాలు వెలిగి ఉంటాయని చెప్పారు. ఎక్కడ ఏం జరిగినా సిసి కెమెరాల్లో రికార్డు అవుతుందని తెలిపారు. అలాంటప్పుడు పాత పద్ధతులకు స్వస్తి పలకాలని కోరారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులు పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఒకరినొకరు కొట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ అధికారులకు, పోలీసు యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, పత్తికొండ ఆర్‌డిఒ దేవదాస్, దేవదాయ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్, తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఆర్ఐ వి నోద్ కుమార్, మండల సర్వేయర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

అర్జీలకు ఎండార్స్‌మెంట్ తప్పనిసరి : జెసి

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

స్పందన లో వచ్చే అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్‌ఒ కె.మధుసూదన్‌రావు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు.


వినతులను స్వీకరిస్తున్న జెసి నారపురెడ్డి మౌర్య

కావేరి జాదు బాధిత రైతులకు న్యాయం చేయాలి

- కలెక్టరేట్ ఎదుట ఎపి రైతు సంఘం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

2021 బి22 కావేరి జాదు రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు వ్యవసాయ కమిషనర్ దగ్గర పెండింగులో ఉన్న జడ్జిమెంట్ ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కావేరి జాదు బాధ్యత రైతులు ధర్నా నిర్వహించారు. జి.రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి పి.కోటకొండ సూరి మాట్లాడారు. 2021 సంవత్సరం ఖరీఫ్‌లో కావేరి కంపెనీకి సంబంధించిన జాదురకం విత్తనాలు వేసి వేలాదిమంది రైతులు వేల ఎకరాలలో పంట వేసి నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులు అనేక రూపాలలో ఆందోళన చేసిన ఫలితంగా ప్రభుత్వం , అధికారులు శాస్త్రవేత్తలు పరిశీలించి నకిలీ విత్తనాల వల్లనే పంట దిగుబడి రాలేదన్నారు. నిర్ధారణ చేసి ఎకరాకు మూడు క్వింటాళుకు రూ.23,307 ధర లెక్కించి చెల్లించాలని వ్యవసాయ శాఖ అధికారులు కంపెనీని ఆదేశించినట్లు తెలిపారు. 1889 మంది రైతులు 1770 ఎకరాలలో వేసి నష్టపోయారని తెలిపారు. నష్టపోయిన రైతులకు కంపెనీ యాజమాన్యం నష్టపరిహారం ఇవ్వకుండా హైకోర్టులో స్టే పొందిందని తర్వాత రైతులు ఐక్యమై హైకోర్టును ఆశ్రయించగా స్టే వేకెట్ చేసి ప్రభుత్వం కమిషనర్ దగ్గరకు పోవాలని హైకోర్టు ఆదేశించింది. కమిషనర్ వాస్తవాలు అన్నిటినీ పరిశీలించారు. విచారణ పూర్తయి దాదాపుగా ఐదు నెలలు కావస్తున్నదని, ఇంతవరకు ఎటువంటి జడ్జిమెంట్ ఇవ్వ లేదన్నారు. రైతులు తీవ్రమైన ఆందోళనకు మనోవేదనకు గురవుతున్నారన్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా పంటలు లేక ధరలు లేక నష్టపోతున్న పరిస్థితులలో కావేరి జాదు రకం విత్తనాల వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం వస్తే కొంతైనా ఊరట ఉంటుందని రైతులు ఆశిస్తున్నట్టు తెలిపారు. కమిషనర్ రైతుల పట్ల సానుభూతితో తక్షణమే తమ తీర్పును రైతులకు అనుకూలంగా ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ విషయాన్ని సంఘం నాయకులు జాయింట్ కలెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంవత్సరం కూడా ఖరీఫ్‌లో వేసిన పంటలు వర్షాలు లేక ఎండిపోయి పీకి వేసిన పరిస్థితి ఉన్నదని, ఇటువంటి పరిస్థితుల్లో కావేరి జాదూరకం విత్తనాల వలన నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంచికలపాడు నగేష్, మునగాలపాడు కృష్ణారెడ్డి చెరుకు చెర్ల భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, ఉయ్యాలవాడ పుల్లారెడ్డి, గుడిపాడు రంగారెడ్డి, పెద్దారెడ్డి, శివారెడ్డి , మాణిక్యాల రెడ్డి , వందలాది మంది రైతులు పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణ



సస్య హీరో షోరూంలో పండగ ఆఫర్లు జోరు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు బళ్లారి చౌరస్తాలోని హీరో షోరూం లో పండగ ఆఫర్లు మొదలయ్యాయని ఈ పండగలకు కొత్త ఉత్సాహంతో హీరోని ఇంటికి తెచ్చుకోండని సంస్థ ఎండి తెలిపారు. ఆయన ఈ కింది ఆఫర్ల గురించి వివరించారు. ప్రతి స్కూటర్ కొనుగోలు పై రూ.3900 వరకు యాక్సిసరీస్ ఉచితం. హెచ్ఎఫ్ డీలక్స్ పై రూ.3000 క్యాష్ డిస్కౌంట్ , మూడు సర్వీసులు ఉచితం. స్ప్లెండర్ పై రూ.1000 , మూడు సర్వీసులు ఉచితం ఫ్యాషన్ పై రూ.1000 , మూడు సర్వీసులు ఉచితం, గ్లామర్ పై రూ.3000 ఎక్స్ఛేంజ్ బెనిఫిట్ ఉందన్నారు. ఎంపిక చేసిన ఫైనాన్స్ డెలివరీ పై రూ.1500 పెట్రోల్ ఉచితం. హీరో వాహనం రూ.501 ప్రీ బుకింగ్ చేసుకోవడం వల్ల సిల్వర్ కాయిన్ ఉచితం అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.



సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మునిసిపల్ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నెహ్రూనగర్‌కు చెందినా కుచేలుడు, తమ వీధిలో ఉన్నటువంటి మురుగు నీటి వ్యవస్థ పూర్తిగా పాడైనదని, దీని వలన పారిశుధ్య , ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వీలైనంత త్వరగా ఈ సమస్యకు ఒక పరిష్కారం చూపాలని కమిషనర్‌ను కోరారు. కర్నూలు సివిల్ ఫోరం అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి , ఇతర సభ్యులు, కర్నూలు నగరానికి రెండవ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కట్టించి కొత్త కాలనీలకు నీరందించ వలసినదిగా కమిషనర్‌ను కోరారు. కర్నూలు సివిల్ ఫోరం అధ్యక్షులు నంది రెడ్డిసాయి రెడ్డి , ఇతర సభ్యులు, గుత్తి పెట్రోలు బంక్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ దగ్గర , ఐటిసి ఫ్లైఓవర్ దగ్గర, భారి వాహనాల వలన ట్రాఫిక్ సమస్యలు, ఎటువంటి ఇబ్బంది రాకుండా రోడ్డును కొంత మేరకు వెడల్పు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఇలా అనేక సమస్యలతో కూడిన వినతులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. .

పథకాల అమలులో అధికారులు చర్యలు తీసుకోవాలి

దిశా ఛైర్మన్ డాక్టర్ ఎస్.సంజీవ్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కేంద్ర ప్రభుత్వ పథకాలను మెరుగైన రీతిలో అమలు చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణకమిటీ (దిశా) ఛైర్మన్ కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణకమిటీ (దిశా) సమావేశాన్ని సంజీవ్ కుమార్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నగర మేయర్ బివై.రామయ్య, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ కృష్ణా నదిపై నిర్మించిన ఐకానిక్ బ్రిడ్జ్ బదులుగా బారేజ్ నిర్మాణం చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ విషయమై నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా , సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియజేశామన్నారు. ఇ-తాండ్రపాడు లోని ఆల్కలీస్ ఫ్యాక్టరీ నుండి తీవ్ర కాలుష్యం వెలువడుతోందని, చుట్టుపక్కల 10 గ్రామాల్లో పర్యావరణం, ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఈ ప్రాంతంలో భూగర్భ జలాల పరీక్షలు నిర్వహించాల్సిందిగా అధికారులను కోరారు. కర్నూలు రైల్వే స్టేషన్‌కు ప్రస్తుతం తూర్పు దిక్కున గేటు ఉందని పశ్చిమ దిక్కున కూడా గేటు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై కర్నూలు నగర మేయర్ స్పందిస్తూ పశ్చిమ దిక్కున గేటు ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడారు. వారి నియోజకవర్గ పరిధిలోని సమస్యలను వివరించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ బుగ్గ నుంచి గిద్దలూరు వరకు సింగిల్ లైన్ మాత్రమే ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎన్‌హెచ్ అధికారులను కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మహిళా సంక్షేమ అధికారులు బాల్య వివాహాలపై అవగాహన కల్పించేలా విస్తృతంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా దిశా కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలను పూర్తిస్థాయిలో మరుసటి సమావేశం నాటికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దిశా కమిటీ సభ్యులు రమేష్, ఇల్లూరి నరసింహ, కృష్ణారెడ్డి, రాజు, సుంకన్న, వాణి పుష్పలత పలు సమస్యలను ఛైర్మన్ దష్టికి తెచ్చారు. జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, సిపిఒ అప్పలకొండ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దిశా ఛైర్మన్ డాక్టర్ ఎస్.సంజీవ్ కుమార్

విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ఎదుట వరదబాధితుల ధర్నా

సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన డిఇ ఓబులేసు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వరద బాధితుల కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని సోమవారం ఎస్ఇ కార్యాలయం ఎదుట పట్టణ పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎం.నాగరాజు మాట్లాడుతూ పదేళ్ల క్రితం వరదల్లో సర్వం కోల్పోయిన వరద బాధితులకు సమ్మర్ స్టోరేజ్ సమీపంలో 500 మందికి పైగా ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, అందులో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో బేస్ మట్టం వరకు ఇళ్ల నిర్మాణం చేసి వదిలేశారన్నారు. మరికొందరు తమ కష్టార్జితంతో ఇల్లు నిర్మించుకున్నారన్నారు. విద్యుత్ స్తంభాలు వేయాలని అధికారుల చుట్టూ తిరిగి అలిసిపోయి విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ ఆఫీసు ఎదుట తమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయాల్సి వచ్చిందని చెప్పారు. దళితులు వెనుకబడ్డ వర్గాలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. విద్యుత్ సమస్య పరిష్కారం ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఆఫీస్ ఎదుటే నిరవధికంగా బైటాస్తామన్నారు. వినతి పత్రం అందుకున్న డిఇ ఓబులేసు మాట్లాడుతూ సోమవారం నుండే సర్వే ప్రారంభిస్తామన్నారు. తొందర్లో విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో ఎ.వెంకటేశ్వర్లు, డి.కుమార్, శ్రీనివాస్‌రెడ్డి యాకోబు,నాగేశ్వరావు, మద్దిలేటి, అయ్యన్న, శ్రీనివాసులు, ఎస్ఆర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

కలెక్టరేట్ ఎదుట సిపిఐ ధర్నా


ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సిపిఐ , ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. ముందుగా అంబేద్కర్ భవన్ నుండి వందలాదిమంది సిపిఐ శ్రేణులు,రైతులతో ఎండిన పంట మొక్కలతో భారీ ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం చేరుకున్నారు. ఈ ర్యాలీలో వినూత్న రీతిలో ఎద్దుల బండి పై రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టు ప్రదర్శించారు . జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వేసిన పత్తి, వేరుశనగ, కంది, ఆముదం, ఉల్లి, మిర్చి, ఉద్యానవన పంటల విత్తనం వేసిన కాలం నుండే తీవ్ర వర్షాభావ పరిస్థి తుల వల్ల మొత్తం ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపో యారన్నారు. రైతులు ఖరీఫ్ సీజన్లో పంట పెట్టుబడి కోసం బ్యాంకుల్లో, కొంతమంది ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పుచేసి పంటసాగు చేశారు. ఇప్పుడు పంట పూర్తి స్థాయిలో ఎండిపోయి చెల్లిగవ్వ చేతికి రాకపోవడంతో జిల్లావ్యాప్తంగా రైతులు నిరాశలో అప్పులు ఎలా తీర్చాలని తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. జిల్లాలో రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యేలు గానీ, జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు.

దళితులకు మిగులు భూములను పంపిణీ చేయాలి

తహశీల్దార్ కార్యాలయం ఎదుట కెవిపిఎస్, వ్యకాస ధర్నా


ప్రజాశక్తి - తుగ్గలి



దళితులకు భూమిని పంపిణీ చేయాలని తుగ్గలి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు.కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తిరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి రంగరాజు మాట్లాడుతూ దళితులకు భూ పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిరుపేద దళితులకు కనీసం సెంటు కూడా లేని దళితులకు తక్షణమే భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దళితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఒక పక్క ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, చాలా గ్రామాలలో మాత్రం దళితులకు భూ పంపిణీ జరగలేదన్నారు. తుగ్గిలిలోని దళితులు చాలామంది ప్రభుత్వ భూ పంపిణీకి నోచుకోలేదన్నారు. ఎస్‌సి కాలనీలో స్మశాన వాటిక లేకపోవడంతో ఎస్‌సిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దళితులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలన్నారు. తహశీల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు.

సలీం శంకర్ ఆదీనంలోని భూమిని పేదలకు పంచాలి : సిపిఎం

ప్రజాశక్తి-గూడూరు


మాట్లాడుతున్న నారాయణ

గూడూరు, సి బెళగల్ మండలాల పరిధిలో సలీం శంకర్ ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ బంజరు భూములను రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ అన్నారు. గూడూరు సిఐటియు కార్యాలయంలో గూడూరు, సి.బెళగల్ మండలాల సిపిఎం మండల కమిటీ సభ్యుల సమావేశం గూడూరు కార్యదర్శి కె.రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. కెవి. నారాయణ, గూడూరు మండల కార్యదర్శి జె. మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ మెంట్ కమిటీని ఏర్పాటు చేసి భూమిలేని పేదలకు ప్రభుత్వ బంజరు భూములను ఇచ్చి పట్టాలు ఇస్తామని ప్రకటన చేసిందని, ఆ రకంగా సలీం శంకర్ ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేయించి భూమిలేని పేదలందరికీ కేటాయించి పట్టాలు ఇవ్వాలన్నారు. సలీం శంకర్ అక్రమన లో ఉన్న ప్రభుత్వ భూములను గ్రీన్ కో లాంటి కంపెనీలకు లీజుకి ఇవ్వడానికి ఆయనకు ఎటువంటి హక్కులు ఉన్నాయని , నిజంగా హక్కులు కలిగి ఉంటే, మైనింగ్ అధికారులు గ్రీన్ కో కంపెనీకి నోటీస్‌లు ఎందుకు ఇస్తారని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు భూ సర్వే చేసి, ప్రభుత్వ భూముల వివరాలు తెలియజేయాలని, మిగులు, ఆక్రమణకు గురి అయిన భూములు పేదలకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బానిస బతుకులను మార్చుదాం

- ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - కౌతాళం



సమావేశంలో మాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్

దళితుల్లో విద్యతో బానిస బతుకులను మార్చుదామని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని కామవరం గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులను పోరాడి సాధించుకోవాలని కోరారు. రాజ్యాంగ హక్కులు పొందాలంటే దళితులందరూ విద్యావంతులు కావాలని తెలిపారు. రాష్ట్రంలో దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. కామవరంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి అంబేద్కర్ విగ్రహం పక్కన ఆయన సతీమణి విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, వీర సేనా రెడ్డి, మహేంద్రరెడ్డి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, ఆల్ఫ్రెడ్ రాజు, జానయ్య, కౌతాళం సర్పంచి పాల్ దినకరన్, జైభీం నాయకులు అవతారం, కామవరం సర్పంచి వసంత్ కుమార్ పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



ప్రజలకు తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని 1వ వార్డులో 'బాబుతో నేను' నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించారు. వార్డులోని ప్రజలతో కలిసి ప్రజావేదిక ద్వారా రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధికార వైసిపి వైఫల్యాలను, కక్ష సాధింపు చర్యల గురించి ప్రజలకు వివరించారు.

కైరుప్పలలో నీటి సమస్య పరిష్కరించాలి

- పంచాయతీ కార్యదర్శికి సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఆస్పరి



కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలోని కైరుప్పల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో కైరుప్పల గ్రామ సచివాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలని, బీసీ, ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు వేయాలని కోరారు. వీధిలైట్లు వేసి పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేపట్టాలన్నారు. పంచాయతీ అధికారి రామ్మూర్తి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకుండా ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం గ్రామ కార్యదర్శులు రామాంజనేయులు, వీరేష్, సీనియర్ నాయకులు పెద్ద రంగన్న, నరసింహులు, వీరభద్రి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శివ, వీరేష్, రవి, రాము, రంగస్వామి, రాముడు, ప్రకాష్, నాగార్జున, శాంతిరాజు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షునిగా నెట్టికంటయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి



ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షునిగా జిఎస్.నెట్టికంటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి గాదిలింగ సోమవారం తెలిపారు. నూతనంగా ఎంపికైన నెట్టికంటయ్య మాట్లాడుతూ... మందకృష్ణ నాయకత్వంలో మండల అభివృద్ధికి, ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు. ఎబిసిడి వర్గీకరణ సాధించడమే అంతిమ లక్ష్యమన్నారు. మండలంలోని గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రభుత్వం నుంచి రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

జాతీయ రహదారిని పూర్తి చేయాలి

- కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఆలూరు

పెండింగ్‌లో ఉన్న 167వ జాతీయ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణస్వామి, మండల కన్వీనర్ షాకీర్ కోరారు. సోమవారం కలెక్టర్ డాక్టర్ సృజన దేవరగట్టుకు వచ్చిన సందర్భంగా ఆలూరు గెస్ట్ హౌస్‌లో సిపిఎం నాయకులు, పట్టణ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడారు. ఆదోని నుంచి చింతకుంట వరకు 167వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నూతన బిటి రోడ్డు నిర్మాణాన్ని ఎస్‌ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ గుత్తేదారు నాలుగేళ్లుగా నత్తనడకన పనులు చేపడుతున్నారని తెలిపారు. ఆలూరు బెల్లిగుండు ఆంజనేయస్వామి విగ్రహ ఆవరణలో తొలిగేట్ నిర్మాణం కోసం ఉన్న రోడ్డును తవ్వి గుంతలమయంగా మార్చారని చెప్పారు. డ్రెయినేజీ, రోడ్డు వేస్తామనిపట్టణంలో ఇరువైపులా ఉన్న చిన్నాచితక దుకాణ దారులను తొలగించి వారి జీవనోపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదైనా రోడ్డు వేయలేదని, జాతీయ రహదారి కావడంతో దుమ్ము, ధూళి, గుంతలతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు, వాహన దారుల ఇబ్బందులను గుర్తించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ... సంబంధిత అధికారులతో చర్చించి పనులు చేపడతామని తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్, పట్టణ దుకాణదారులు మారెప్ప, రామదాసు, ఉసేని, చంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బాధితులకే పంచి పెట్టు

- ఎమ్మెల్యేకు ఉమాపతి నాయుడు సవాలు

ప్రజాశక్తి - ఆదోని



ఆదోని శివారులోని 352 సర్వే నెంబర్ ప్లాట్ల స్థలాన్ని బాధితులకు పంచి పెట్టాలని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. మండగిరిలోని 352 సర్వే నెంబర్‌లో ఉన్న భూమిని కబ్జా చేశారంటూ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఉమాపతి నాయుడు పేరును ప్రస్తావించారు. సోమవారం ఉమాపతి నాయుడు స్పందించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 352 సర్వే నెంబరుపై బాధితులు బయటకొచ్చి ఎమ్మెల్యే, అనుచరులపై విమర్శిస్తుంటే తనపై అంటగట్టడం పద్ధతి కాదంటూ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు. 352 సర్వే నెంబర్‌కు సంబంధించి 400 మంది బాధితులకు న్యాయం చేస్తున్నామని, ఒక్కొక్కరికి రూ.1.60 లక్షలు ఇస్తున్నామని వైసిపి నాయకులు చెబుతున్నారని అన్నారు. తాను 20 ఏళ్లకుపైగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని, వందల ఎకరాల్లో వెంచర్లు వేసి లే అవుట్ చేసి వేల ప్లాటులు అమ్మానని, కొన్నానని తెలిపారు. ఎక్కడా ఒక్క అడుగు ప్రజలను మోసం చేసిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మెల్యే ముందుకొచ్చి ఆ స్థలాన్ని ఎన్ఎ చేసి, కాంపౌండ్ వేసి తన చేతుల్లో పెడితే కేవలం ఒక ఏడాదిలో బాధితులకు రూ.3 లక్షలకుపైగా ఇప్పిస్తానని తెలిపారు. 352 సర్వే నెంబర్‌పై సిబిఐ విచారణ చేపట్టి, ఎవరు కబ్జాదారులో, ఎవరు వ్యాపారులో ప్రజలకు తెలిసేలా చేయాలని హితవు పలికారు.

వైసిపి ప్రభుత్వానికి ఓటమి భయం

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

వైసిపి ప్రభుత్వానికి ఓటమి పట్టుకుందని, ఆ భయంతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్‌మెంట్‌లో కేసులో అక్రమంగా అరెస్టు చేయించిందని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన, క్లస్టర్ ఇన్‌ఛార్జీ భరద్వాజ శెట్టి ఆధ్వర్యంలో 'బాబుతో నేను' చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే అవినీతి, ఆరోపణలు లేని ఏకైక వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. వైసిపి ప్రభుత్వం కుట్రపూరిత చర్యలతో అవినీతి, అసత్య ప్రచారం చేస్తూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయించిందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో వ్యతిరేకత ఉందని గ్రహించి, బాబుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. ఇంటింటికీ తిరుగుతూ అక్రమ కేసుపై ప్రజలకు తెలియజేశారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు అయ్యన్న, వక్రాని వెంకటేశ్వర్లు, ఉమర్ సాబ్, రవితేజ శెట్టి, సల్మాన్ రాజు, నాడిగేని రంగడు, మహాదేవ, కొండగేని వీరారెడ్డి, మారెప్ప, రాజు, సరోజ పాల్గొన్నారు.



'బాబుతో నేను' నిర్వహిస్తున్న తిక్కారెడ్డి

సాగునీటి కోసం రైతుల నిరీక్షణ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని ఎల్‌ఎల్‌సి ఆయకట్టు కింద పంటలు సాగు చేసిన ఆయకట్టు రైతులు నిరీక్షిస్తున్నారు. పంటలను కాపాడుకోవడానికి ఎల్‌ఎల్‌సి కాలువ నీటి కోసం ఇరిగేషన్ కార్యాలయాలు, కాలువల వెంట తిరుగుతూ కష్టాలు పడుతున్నారు. మండలంలో తుంగభద్ర దిగువ కాలువ కింద సుమారు 2800 ఎకరాల రబీ ఆయకట్టు భూమి ఉంది. పిడి డిస్ట్రిబ్యూటరీ కాలువ ఆయకట్టు పరిధిలో పంటలు సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఓ పక్క వర్షాలు లేక, మరోపక్క కాల్వలకు సరైన సమయంలో నీళ్లు రాక పంటలు ఎండుతున్నాయి. పంటలను కాపాడుకోవడానికి సోమవారం కాలువ గట్టుపై సాగునీటి విడుదల కోసం గంటల తరబడి నిరీక్షించారు. సమాచారం తెలుసుకున్న ఎల్‌ఎల్‌సి గోనెగండ్ల సెక్షన్ జెఇ ఉదయ భాస్కర్ రైతులు వేచి ఉన్న కాలువ దగ్గరికి వెళ్లి రైతులతో మాట్లాడారు. విడతల వారీగా నీటిని విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం నీరు కోడుమూరుకు వెళ్తోందని, ఐదు రోజుల తర్వాత వంతు రాగానే పిడి కాలువకు నీటిని విడుదల చేస్తామని రైతులను సముదాయించారు.



కాలువపై నిరీక్షిస్తున్న రైతులు

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

- ఎంపిపి లక్ష్మీదేవమ్మ

ప్రజాశక్తి - నందవరం

బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎంపిపి లక్ష్మీదేవమ్మ తెలిపారు. సోమవారం ముగతి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 18 ఏళ్లు నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయరాదని, వివాహం చేస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గర్భిణీ అయిన తర్వాత ప్రసవ సమయంలో బిడ్డతో పాటు తల్లి కూడా ప్రాణాపాయం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పెళ్లిళ్లు చేసే ముందు జాగ్రత్తగా ఆలోచించాలని సూచించారు. వివికె దస్తగిరి, మహిళలు పాల్గొన్నారు. **హాలహర్విలో** ఎపిఎం శివయ్య అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. పొదుపు మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. మండల సమైక్య అధ్యక్షులు వెంకటలక్ష్మి, సిసిలు గోవిందప్ప, వెంకటరత్నం, అకౌంటెంట్ నరసింహులు పాల్గొన్నారు.



నందవరంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మీదేవమ్మ

గోనెగండ్లలో వైఎస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) గోనెగండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలతో బాల్యవివాహాల నియంత్రణ, బాలికల స్వావలంబన కోసం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌ఛార్జీ ఎపిఎం ముక్కన్న, సిసిలు లలితా రాణి, శకుంతల, వీర కృష్ణుడు, వెంగన్న, అకౌంటెంట్, రంగశ్రీ పాల్గొన్నారు. **మంత్రాలయంలో** స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం నుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. వైకెపి ఎపిఎం జయశ్రీ, తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడారు. ఎంపిడిఒ మణిమంజరి, హౌసింగ్ డిఇ లాల్ కృష్ణయ్య, అంగన్వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, మహిళలు ప్రమాణం చేశారు.



తాగునీటి వసతిని ప్రారంభిస్తున్న అధికారులు

తాగునీటి వసతి ఏర్పాటు

ప్రజాశక్తి - కోసిగి

కోసిగిలోని ఎపి మోడల్ స్కూల్ సమీపంలో కొత్తగా ఏర్పాటైన జగనన్న కాలనీకి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు తాగునీటి వసతిని ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మల్లికార్జున రెడ్డి, వైసిపి యువ నాయకులు రాజేష్ తెలిపారు. సోమవారం సర్పంచి అయ్యమ్మ సమక్షంలో కొత్తగా ఏర్పాటు చేసిన బోర్లకు కొత్త మోటార్లు అమర్చి తాగునీటిని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎఇ మల్లికార్జున రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్తగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించామన్నారు. ఒక్క కోసిగిలోనే జగనన్న కాలనీలో ఏడు బోర్లు వేయించామని తెలిపారు. 30 మినీ ట్యాంకులను ఏర్పాటు చేసి తాగునీటి వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, సర్పంచి అయ్యమ్మకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. బేడ బుడగ జంగం తాలూకా అధ్యక్షులు అయ్యప్ప, కాలనీ వాసులు మారెప్ప పాల్గొన్నారు.

ఎమ్మిగనూరును కరువు మండలంగా ప్రకటించి

రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని సిపిఎం నాయకులు సి.గోవిందు, బి.రాముడు, రైతుసంఘం నాయకులు అబ్దుల్లా, సుభాన్ డిమాండ్ చేశారు. సోమవారం 'స్పందన'లో తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం, రైతు సంఘాల నాయకులు గోవిందు, రాముడు, అబ్దుల్లా, సుభాన్ మాట్లాడారు. ఎమ్మిగనూరు మండలాన్ని కరువుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావం వల్ల మండలంలో రైతులు తీవ్రంగా నష్టం పోయారని పేర్కొన్నారు. మండలంలో ఎల్‌ఎల్‌సి ఆయకట్టు కింద నీరందక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేశారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల వల్ల పెట్టుబడి రాక రైతుల అప్పుల పాలయ్యారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు, పంట నష్టపరిహారం కింద ఎకరాకు రూ.40 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనవరి చివరి దాకా ఎల్‌ఎల్‌సి నీరందించాలి కోరారు. రైతులు తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌలుదారులకు కౌలు రద్దు చేసి వారికి కూడా నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు. రైతులు రాజు, బాష, రమేష్ పాల్గొన్నారు.

బోర్ల రైతులకే వేరుశనగ విత్తనాలు

దేవనకొండ : మండలంలో వ్యవసాయ బావులు, బోర్లు ఉన్న రైతులకు మాత్రమే రబీ సీజన్ కింద వేరుశనగ విత్తనాలు ఇవ్వనున్నట్లు ఎఒ సురేష్ బాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హంద్రీనీవా కాలువ సాగునీరు నవంబర్‌లో నిలుపుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారని అన్నారు. తక్కువ సమయంలో చేతికొచ్చే కొర్ర, సజ్జ వంటి పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. వేరుశనగ విత్తనాలు కావాల్సిన బోరు రైతులకు బోరు విద్యుత్ బిల్లు ఆధారంగా పంపిణీ చేస్తామని చెప్పారు.



క్రమశిక్షణకు మారు పేరు 'వైష్ణవి'

- ఘనంగా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైష్ణవి కళాశాల విద్యార్థులు క్రమ శిక్షణకు మారు పేరని వైష్ణవి కళాశాల ఛైర్మన్ గడిగే లింగప్ప, కరస్పాండెంట్ సత్యసిరి తెలిపారు. సోమవారం సోమప్ప మెమోరియల్ హాలులో వైష్ణవి కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో అలరించారు. కాంతారా సినీ గీతాలకు విద్యార్థులు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథిగా పుష్ప విచ్చేశారు. వైష్ణవి కళాశాల డైరెక్టర్లు కనకనిధి, విష్ణుప్రభు, గంగన్న, ప్రిన్సిపల్ మునెప్ప, కె.మధుబాబు పాల్గొన్నారు.

'ఎన్నో ఏళ్ల బీసీల కల సాకారం'

ఆదోని : ఎన్నో ఏళ్ల బీసీల కల సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆదోనిలోని కార్యాలయం లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 15 నుంచి బీసీల కుల జనగణన చేపడతామని నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ పదవులు బీసీలకు ఎంతో గౌరవమన్నారు. ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, మంత్రాలయం తాలూకా అధ్యక్షులు పెద్దకడబూరు రఘురాం, తాలూకా గౌరవ సలహాలు బి.రాముడు, పట్టణ గౌరవ సలహాదారులు కపటి వీరభద్ర, డాక్టర్ సోమశేఖర్, నీలకంఠ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దతుంబళం విద్యార్థిని

ఆదోనిరూరల్ : ఇటీవల జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో పెద్దతుంబలం నేషనల్ స్కూలు విద్యార్థిని భాగ్యలక్ష్మీ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంపికయ్యారు. సోమవారం ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడారు. పట్టుదల, క్రమశిక్షణతో సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఊరు ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటిన భాగ్యలక్ష్మీని, తర్ఫీదు ఇచ్చిన పిఇటిని అభినందించారు.

కొఠారి మిల్లు కార్మికుల ఆకలి కేకలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలోని కొఠారి మిల్లు మూతబడి ఏళ్లు గడుస్తున్నా న్యాయం జరగకపోవడంతో కొఠారి మిల్లు కార్మికుల ఆకలి కేకలు వర్ణనాతీతమని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, మిల్లు యూనియన్ (సిఐటియు) నాయకులు ఈరన్న, ఉసేన్ తెలిపారు. సోమవారం ఆదోనిలోని కౌడల్ పేటకు చెందిన మిల్లు కార్మికుడు మంచానికి పరిమితమైన 78 ఏళ్ల వయస్సున్న వలీ, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారు మాట్లాడుతూ... వలీ కుటుంబ సభ్యులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. ఒక్కగానొక్క కుమార్తె మృతి చెందారని చెప్పారు. ఆదాయ వనరుల్లేక పూట గడవడమే కష్టంగా మారిందన్నారు. మిల్లు కార్మికుడు వలీ కనీసం తన కాల కృత్యాలను కూడా తీర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. 75 ఏళ్ల అతని భార్య అన్ని తానే చూసుకుంటూ బతుకుపై భరోసానిస్తున్నారని తెలిపారు. కొఠారి మిల్లుకు రూ.కోట్ల ఆస్తులున్నా కార్మికులు ఆకలి చావులు, అర్ధాకలితో అలమిటిస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోర్టు తీర్పులు ఇచ్చినా యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా కొఠారి మిల్లు యాజమాన్యం కార్మికుల ఆకలి చావులను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు బకాయిలు చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.



కార్మికుని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

జగన్ పాలనలో అన్ని వర్గాలకూ సముచిత స్థానం

- జడ్‌పిటిసి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి



గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న జడ్‌పిటిసి విరుపాక్షి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమ పథకాలు అందించడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించారని పంచాయతీ రాజ్ ఉమ్మడి జిల్లాల వింగ్ అధ్యక్షులు, జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. సోమవారం చిప్పగిరిలో వైసిపి సీనియర్ నాయకులు మహానంది గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రారంభమైన 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో పేదలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో కూడా నిర్వహిస్తే పేదలు బాగుంటారని ప్రతి పేదవాడు జగనన్నను ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. వచ్చే జనవరి నుంచి వృద్ధులకు రూ.3 వేల పింఛను అందజేస్తారన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసిపి అద్భుత విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సేవలందించాలి

- తహశీల్దార్ వెంకటేష్ నాయక్

ప్రజాశక్తి- దేవనకొండ

రెవెన్యూ సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తహశీల్దార్ వెంకటేష్ నాయక్ సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయాన్ని వైఎస్ఆర్ క్రాంతి పథం భవనాలకు మరమ్మతులు చేయించి సోమవారం తహశీల్దార్ కార్యాలయాన్ని మార్చారు. పేద పండితుల మంత్రోచ్చరణల మధ్య పూజలు నిర్వహించి కార్యాలయంలోకి రికార్డులు, సామగ్రిని మార్చారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. డిప్యూటీ తహశీల్దార్ సుదర్శనం, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, సిబ్బంది పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది



ఆదోనిలో మాట్లాడుతున్న ఎంపిడిఒ గీతావాణి

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపిడిఒ గీతావాణి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దతుంబలం గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. సర్పంచి ఉచప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గీతావాణి మాట్లాడారు. ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయమని, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు వైద్యపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపిటిసిలు మౌల సాబ్, భాగ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, వైద్యులు నీలోఫర్, ఇమ్రాన్, జుబేరీయ, మయూర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపిహెచ్ఒ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పేదలకు 'సురక్ష' ఒక వరం : సర్పంచి

మంత్రాలయం : పేదలకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' ఒక వరమని సర్పంచి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని వి.తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' ద్వారా మండల వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది బిపి, షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం వంటి 9 పరీక్షలను చేసి తగిన మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో మూడు రోజులుగా దండోరా వేయించి ప్రజలకు సమాచారం అందించామని పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శి వీరేష్ ప్రజలను చైతన్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. కలుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావన, కాచాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వసంత, 104 డాక్టర్ రాణి, సిబ్బంది భారతి, సుశీల, విజయలక్ష్మి, రంగమ్మ, మహిళా పోలీసు వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సుజాత, విఆర్ఎ నరసప్ప, పోలీసు సిబ్బంది చెన్న బసప్ప, దశరథ రాముడు పాల్గొన్నారు.



ప్రజలకు మందులను పంపిణీ చేస్తున్న సిబ్బంది

కార్మిక హక్కులను కాలరాస్తున్న

మాధవరం స్టీల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి

- నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ డిమాండ్

ప్రజాశక్తి - మంత్రాలయం

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మాధవరం స్టీల్ ఫ్యాక్టరీని వెంటనే సీజ్ చేయాలని నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దేవపుత్ర మాదిగ, మండల నాయకులు స్వామినాథం ఏసన్న ఆధ్వర్యంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వెట్టిచాకిరి చేయిస్తూ కంపెనీలో ఉద్యోగులపై మానసిక హింసలకు గురి చేస్తున్నారని తెలిపారు. రైతులు వేసిన పంటలపై కాలుష్య ప్రభావం చూపుతోందని, పంటల దిగుబడి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీ సుమాల చార్లెస్ మాదిగ, ప్రసన్న మాదిగ, బేడ బుడగ జంగం నవ్యాంధ్ర రాష్ట్ర నాయకులు మోతె రామరాజు మాట్లాడుతూ... కొత్త లేబర్ చట్టాలు, వేతన నియమాల చట్టం ప్రకారం ఒక కంపెనీ ఉద్యోగి వారంలో 48 గంటలు మాత్రమే పని చేయాలని తెలిపారు. మాధవరం స్టీల్ ఫ్యాక్టరీలో వారానికి 72 గంటలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని చెప్పారు. వారికి ఓవర్ టైం డ్యూటీ డబ్బులు చట్ట ప్రకారం రెట్టింపు చెల్లించాలని కోరారు. రోజుకు 12 గంటలు పని చేయించుకుని ఉద్యోగుల జీవితాలతో కంపెనీ జనరల్ మేనేజ్‌మెంట్ వెంకటేశ్వర్లు చెలగాటమాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీ 24 గంటలు విద్యుత్ వినియోగించుకొని చుట్టుపక్కల గ్రామాలను అంధకారంలో నెట్టివేసిందని తెలిపారు. పొగ పీల్చుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని చెప్పారు. వారికి హెల్త్ క్లినిక్‌లు కంపెనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంటనష్టం, విద్యుత్, హెల్త్ క్లినిక్‌లు, కంపెనీ ఉద్యోగులకు భద్రత, రోజుకు 8 గంటల డ్యూటీ టైం కల్పించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**IN THE COURT OF HONOURABLE
II ADDITIONAL
DISTRICT JUDGE : ADONI
O.S.NO.50/14**

Between :
Karekal Naganna goud. ...Plaintiff
Vs
Kerekal Virupakshi goud and other. ...Defendant

To
Gadi Linganna goud S/o Virupakshi goud
H.No.1/130, Golyam (V), Halaharvi (M),

Where as the above named plaintiff has filed a petition against the respondent for adding legal heir of virupakshigoud. you are hereby reqvired to appear in the court on the 18-10-2023 as such you are hereby sunned to apper before the honble court in person or thrugh pleader. failing wihch the matter will be dealt by the court by seting exparte you.

TLVS. Sarma,
Advocate,
Adoni.

మహారాజరాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ఆదోని

E.P. NO: 23/2022 IN Dispute No: 106/2020.

Between:-
M/s. సఖి చిట్ ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్, ఆదోని రెప్రెసెంటెడ్ బై అథోరైజెడ్ సిజ్ఞటెరి/ఫోర్మాన్ ఎస్.అశోక్ కుమార్. ...డిక్రీహోల్డర్

మరియు

బి.శ్రీనాథ్ మరియు ఇతరులు. ...జడ్జిమెంట్ డేటార్స్.

కోర్ట్ వారి ఆదేశాల మేరకు వేలం ప్రకటన.

To,
జడ్జిమెంట్ డేటార్స్ No. 3,
బి.మంజుల, W/o. బి.శ్రీనాథ్,
H.No.6/73/1, బోయగేరి, ఆదోని, కర్నూల్ జిల్లా.

పైన తెలిపిన జడ్జిమెంట్ డేటార్స్ No.3 ఐన బి.మంజుల పై డిక్రీహోల్డర్ ఐన M/s.సఖి చిట్ ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్, ఆదోని, రెప్రెసెంటెడ్ బై అథోరైజెడ్ సిజ్ఞటెరి/ఫోర్మాన్ ఎస్.అశోక్ కుమార్ ఆర్బిట్రేశన్ అవార్డ్ పొందిఉన్నారు. అవార్డ్ ఉత్తర్వుల మేరకు పై కోర్ట్ నందు EP దాకలు చేసి డిక్రీహోల్డర్ కు రావలసిన దబ్బు రాబట్టుకొనుటకు జడ్జిమెంట్ డేటార్స్ No.3 కు చెందిన షెడ్యూల్ ఆస్తిని కోర్ట్ వారు 30/10/2023 ఉదయం గం॥ 10-30 ని॥ల నుంచి సాయంత్రం గం॥05-00 ని॥ల లోపల వేలం యేయ బడును. ఆసక్తి గలవారు పై కోర్ట్ నందు హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
కర్నూల్ జిల్లా ఆదోని మున్సిపాలిటీకి చేరిన సర్వే No. 317/బి, 318ఏలో 5వ వార్డ్ హనుమాన్ నగర్, కాలనీలోని ఫ్లాట్ నం. 511లో కట్టబడిన ఆదోని మున్సిపాలిటీ హోలీ D.No. 5/390/11 కర్నూల్ డిస్టిక్ట్ రిజిస్ట్రేషన్, ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ కలిగిన ఇంటి కొలతలు:
తూ॥ ప॥ 28-9" ఇరవై యెనిమిది అడుగుల తొమ్మిది ఇంచులు లేక 8.76 మీటర్స్
ఉ॥ ద॥ 23 ఇరవై మూడు అడుగులు లేక 7.01 మీటర్లు
మొత్తం విస్తీర్ణం: 73.47 చదరపు గజాలు
తూ॥ రోడ్డు, ప॥ నరసింహులుగారి ఇల్లు,
ఉ॥ గొల్ల రామాంజినేయులు గారి ఆస్తి, ద॥జ్యోతమ్మగారి ఇల్లు

డిక్రీ హోల్డర్ విలువ : 15,00,000/-
అమీనా విలువ : 17,00,000/-

(ఇట్లు కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

సి.సోమ శేఖర్,
డిక్రిహోల్డర్ తరపు న్యాయవాది,
ఆదోని.

పట్టా పాస్‌పుస్తకాలకు భూములు చూపాలి

- వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్
- కలెక్టరేట్ ముందు బాధితులు ధర్నా



ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలకు భూములు చూపించాలని ధర్నా చేస్తున్న బాధితులు, నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మిడుతూరు మండల కేంద్రంలోని పేదలకు ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలకు భూములు చూపించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ఎం.నాగేశ్వరావు, ఎం.సుధాకర్ అధికారులను హెచ్చరించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్ ముందు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు టి.ఓబులేష్ అధ్యక్షతన బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిడుతూరు మండల కేంద్రానికి చెందిన పేదలకు 1996లో 46 కుటుంబాలకు అలగనూరు పొలిమేరలో సర్వే నెంబర్ 22, 25, 26, 47, 68, 376లలో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని, వాటిపై ప్రభుత్వ బ్యాంకుల్లో, సొసైటీలో పంట రుణాలు కూడా ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ విత్తనాలు, ఎరువులు కూడా ఇస్తున్నారని చెప్పారు. పట్టాలు ఇచ్చిన దళితులకు భూములు చూపాలని నాటి నుండి నేటి వరకు వచ్చిన ప్రతి తహశీల్దార్‌కు, ఆర్డిఓకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇస్తున్నా ఫలితం లేదన్నారు. అధికారులు సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. నేడు ఇచ్చిన పట్టా పాస్ పుస్తకాలు రికార్డులో మెన్షన్ కాలేదని, వీటిని డూప్లికేట్ పట్టాలని తెలియజేస్తున్నారని, డూప్లికేట్ పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చిన రెవెన్యూ అధికారులను వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన పట్టా భూముల్లో సొంత భూములు కలిగిన వారు, కర్నూల్‌లో, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉన్న వారు మిడుతూరు మండలంలో బినామీ పేర్లతో పట్టాలు పొంది భూములు కబ్జా చేసి ప్రభుత్వ బ్యాంకుల్లో డబ్బులు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులతో న్యాయ విచారణ జరిపించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. పోలీసులు శాంతియుతంగా ఆందోళన చేయడానికి అనుమతి ఇవ్వకుండా ఉద్యమాలను అణచి వేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. 27 సంవత్సరాల క్రితం పేదలకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చి ఇంతవరకు భూములు చూపకుండా అధికారులు బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నారని విమర్శించారు. అనంతరం నాయకులు కలెక్టర్‌ను కలిసేందుకు లోపలికి వెళ్లేందుకు యత్నించగా త్రీ టౌన్ సిఐ నరసింహులు, పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. పోలీసులకు, నాయకుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. అనంతరం డిప్యూటీ కలెక్టర్ ధర్నా దగ్గరకు వచ్చి సమస్యను జెసితో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడే తహశీల్దార్‌కు ఫోన్ చేసి సమాచారం అడగగా సర్వే తర్వాత మిగులు భూమిని గుర్తించి పంపిణీ చేస్తామని లేదా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతు సంఘం జిల్లా నాయకులు నరసింహ, సిఐటియు నాయకులు రత్నమయ్య, కెవిపిఎస్ నాయకులు లింగస్వామి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు దత్త కుమార్, బిసి సంఘం నాయకులు కురుమూర్తి తదితరులు ధర్నాకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా నాయకులు పి పకీరు సాహెబ్, డేవిడ్, పట్టా పాస్ పుస్తకాలు పొందిన పేదలు జయరాముడు, తిరుపాలు, తిరుపతయ్య, మద్దిలేటి, పుల్లన్న, జయమ్మ, లింగమ్మ, జయలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు

నాణ్యమైన వైద్య సేవలు అందించండి

- స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో నిరుపేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు హాజరైన పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మెడికల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మానిటరింగ్ మెకానిజం పక్కాగా ఉండాలని సూచించారు. మెడికల్ అధికారులకు, స్పెషల్ అధికారులకు కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లోని మెడికల్ క్యాంపులకు ఐఎంఏ డాక్టర్ల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన సేవలకు టెక్నీషియన్ల కొరత లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. చెక్ లిస్టు ప్రకారం అందుతున్న సర్వీసులపై పరిశీలించాలని నియోజకవర్గ స్పెషల్ అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

స్పందనలో కొన్ని వినతులు :

- 'నా భర్త వెంకటన్న పేరు మీద ప్రభుత్వం సర్వే 132-2లో 5 ఎకరాల భూమిని ఇచ్చింది. నా భర్త చనిపోయాక నా పెద్ద కుమారుడు నాకు తెలియకుండా అతని పేరు మీద ఆన్‌లైన్, పట్టాదారు పాసు పుస్తకం చేయించుకున్నాడు. నా భర్త పొలాన్ని నాపేరు మీదకు మార్చి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించగలరు' అని మిడ్తూరు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన గోపాలం సంజమ్మ కలెక్టర్‌కు అర్జీ సమర్పించింది.
- 'నాకు రైతు భరోసా పథకం కింద డబ్బులు పడడం లేదు. నా వివరాలను పరిశీలించి రైతు భరోసా పథకం డబ్బులు వచ్చేలా న్యాయం చేయండి' అని బండి ఆత్మకూరు మండలం బీ.కోడూరు రైతు శీలయ్య దరఖాస్తును సమర్పించాడు.

మూడు చక్రాల సైకిల్ పంపిణీ : వైయస్సార్ సెంటినరీ హాలులో ఆవరణంలో గోస్పాడు మండలానికి చెందిన వికలాంగుడు కె.సుబ్బయ్యకు మూడు చక్రాల సైకిల్‌ను జిల్లా కలెక్టర్ అందజేశారు.

'మధ్యాహ్న' కార్మికులకు వేతనాలు పెంచాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం

ప్రజాశక్తి - నంద్యాల

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలోని నరసింహయ్య భవనంలో నాయకురాలు తులసమ్మ అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గ్రేసమ్మ మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులను గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. మంచి లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల 54 పాఠశాలలో 38 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారని, 88 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. ప్రమాదాలకు గురయిన కార్మికులకు నష్టపరిహారం ఇవ్వడం లేదని, ప్రభుత్వం కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నా వీరికి ఎలాంటి భీమా సౌకర్యం లేదన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, ఈ పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని అన్నారు. మౌలిక సదుపాయాలైన మంచినీరు, వంట షెడ్డు, వంట పాత్రలు, గ్యాస్ స్టవ్ ప్రభుత్వమే కల్పించాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 10 నెలలకే వేతనాలు చెల్లిస్తున్నారని, 12 నెలలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మెస్ ఛార్జీలు రూ. 20 పెంచాలని, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుగుణ కుమారి, నాగేశ్వరమ్మ, తులసి, పుష్పావతమ్మ, శంషాద్ బేగం, రాములమ్మ, లక్ష్మమ్మ, అమీరున్ బి, కుమారి, లక్ష్మీదేవి, వివిధ మండలాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిణిగా అమ్మవారు

- మయూర వాహనంపై స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం బ్రహ్మచారిణి అలంకరణలో అమ్మవారు, మయూర వాహనంపై స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి రాత్రి వరకు స్వామి అమ్మవార్లకు విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు, చండీ హోమం, రుద్ర హోమం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లోని అలంకారం మండపంలో బ్రహ్మచారిణిగా అమ్మవారి ఉత్సవ మూర్తిని ఏర్పాటు చేసి, అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మయూర వాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఆ తర్వాత బ్రహ్మచారిణిగా ఉన్న అమ్మవారిని, మయూర వాహనంపై ఉన్న స్వామి అమ్మవార్లను ఆలయ రాజగోపురం గుండా పురవీధుల్లోకి ప్రవేశింపజేసి గంగాధర మండపం వద్ద నుండి నంది గుడి, బయలు వీరభద్ర స్వామి వరకు, అక్కడి నుండి తిరిగి ఆలయంలోకి గ్రామోత్సవాన్ని ఘనంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు.

భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు : దసరా ఉత్సవాల్లో భక్తులను అలరించేందుకు శ్రీశైల దేవస్థానం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమాలు సాయంత్రం ఐదున్నర గంటల నుండి రాత్రి 11 గంటల వరకు నిర్వహించారు. నిత్య కళారాధన వేదికపై తెనాలికి చెందిన మూలుగుట్ల విశ్వనాథ శర్మ వారిచే దేవీ భాగవతం, కృష్ణా జిల్లాకు చెందిన ఫణి కుమార్‌చే వేణు గానం, చీమకుర్తికి చెందిన బాలయోగి వారిచే భక్తి సంగీతం, విజయవాడకు చెందిన ఎన్ గాయత్రిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాలు భక్తులు అలరించాయి.

గ్రామోత్సవంలో కళాకారుల నృత్య ప్రదర్శనలు : నందికొట్కూరుకు చెందిన లక్ష్మీనారాయణ బృందం వారిచే నాదస్వరం, గుంటూరు జిల్లా అమీనాబాద్‌కు చెందిన రవిశంకర్ బృందం వారిచే కోలాటం, చెక్కభజన, విజయవాడకు చెందిన ప్రమీల బృందం కోలాటం, ఏలూరు చెందిన వీర్నాల పార్వతి బృందం జానపద పగటివేషాల ప్రదర్శన, గుంటూరుకు చెందిన విశ్వనాథ బృందం కేరళ కథకళి వేషాల ప్రదర్శన, వంటి కార్యక్రమాలను దేవస్థానం గ్రామోత్సవంలో ఏర్పాటు చేసింది.



గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్లు



రాష్ట్ర స్థాయి చెస్ విజేతలతో అతిథులు

ముగిసిన రాష్ట్ర స్థాయి చెస్ ర్యాంకింగ్ పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని రామకృష్ణా డిగ్రీ కాలేజీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ స్కూల్స్ ఓపెన్ అండర్-6, 8, 10, 12, 14, 16 బాల బాలికల చెస్ ర్యాంకింగ్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో జాషువా మంగనుస్, సాయి అర్షిత, బండ్ల పనిత్, షారోన్ బ్లేస్సి, హర్షిత్ ఎక్కల గుణశ్రీ, లక్షిత్, కటారి జోష్నా, హర్షవర్ధన్, ఎక్కల శరణ్య, షాలీమ్, అమూల్య విజేతలుగా నిలిచారు. రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పివి.సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ సోమేశల నాగరాజు, టోర్నమెంట్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి, ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద్ జీయర్, 14వ వార్డ్ కౌన్సెలర్ సోమశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామన్న, 23వ వార్డ్ కౌన్సలర్ పార్థుడు, చీఫ్ అర్బీటర్ ఉదయ్ కుమార్ నాయుడులు విజేతలకు ట్రోఫీలు, జ్ఞాపికలు, పతకాలు అందచేశారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అవుకు

వైసిపి ప్రభుత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి తెలిపారు. సోమవారం అవుకు మండలం గుండ్ల సింగవరం గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి ఎమ్మెల్యే చేరుకోగానే నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చౌడేశ్వరి దేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాలరెడ్డి, గ్రామ సర్పంచి కాటసాని రమాకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, మండల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ధి పొందిన బుక్‌లెట్‌ను అందజేస్తు ఎమ్మెల్యే



పేదల ఆరోగ్యానికి పెద్దపీట

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి
- వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్, అర్బన్ సెంటర్స్, విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ వంటి అనేక వైద్య సదుపాయాలు కల్పిస్తూ పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేశారన్నారని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్‌లో రూ. 1 కోటి 25 లక్షలతో నూతనంగా నిర్మించిన 4వ అర్బన్ హెల్త్ సెంటర్‌ను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పట్టణాల్లో, గ్రామాలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా స్పెషలిస్టు వైద్యులను అందుబాటులో ఉంచి పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వైయస్సార్ నగర్‌లో ప్రారంభించిన అర్బన్ హెల్త్ సెంటర్ వైయస్సార్ నగర్, నందమూరి నగర్, బుడగ జంగాల కాలనీ టిడ్కో గృహ సముదాయాల్లో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో వుంటుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ హయాంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు నంద్యాల పట్టణ సమీపంలో వైయస్సార్ నగర్ కాలనీని ఏర్పాటు చేసి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. వైఎస్ఆర్ నగర్, నందమూరి నగర్ కాలనీలను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇన్చార్జి టివి రమణ, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి, రాష్ట్ర ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, వైసిపి పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, కో ఆప్షన్ సభ్యుడు సలాముల్లా, నాయకులు రహంతుల్లా, పార్థుడు, సండే సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ తదితరులు



జిల్లా ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నందికొట్కూరు టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన జి.ప్రకాష్ కుమార్ జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జి.ప్రకాష్ కుమార్ తిరుపతి జిల్లాలోని బాక్రపేట పోలీసు స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పై తిరుపతి విఆర్ నుండి నందికొట్కూరు టౌన్‌కు సిఐగా బదిలీ అయ్యారు.

శిరివెళ్ల సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నేత

రుద్రవరం : సిరివెళ్ల సిఐగా బాధ్యతలు చేపట్టిన వంశీధర్‌ను హరినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సవరం నాగముని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సిఐకు పుష్పగుచ్చం అందజేస్తున్న సవరం నాగముని

నాణ్యమైన వస్తువులు అందించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వందే మార్ట్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం మార్ట్‌ను పరిశీలించి పట్టణవాసులకు నాణ్యమైన వస్తువులను ప్రజలకు అందించాలని యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపార సంస్థలు వస్తేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజలకు గతంలో ఏదైనా వస్తువులు కొనాలంటే కొన్నిచోట్ల మాత్రమే కొన్ని దొరికేవని, కానీ ఈ వందేమార్ట్‌లో అన్ని వస్తువులు లభిస్తాయని చెప్పారు. ఇప్పటికే వందే మార్ట్ నంద్యాలలో మూడు శాఖలుగా విస్తరించి ప్రజలకు మంచి నాణ్యమైన వస్తువులు అందిస్తున్నారని, బనగానపల్లె పట్టణంలో నాలుగవ శాఖ ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వందేమార్ట్ డైరెక్టర్స్ చంద్ర శేఖర్ రెడ్డి, రాఘవేంద్ర, మల్లికార్జున్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, నంద్యాల సిటీ కేబుల్ మేనేజర్ శ్రీరామ్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, బండి బ్రహ్మానందరెడ్డి, ఈసారి ఎల్లయ్య, సైకిల్ షాప్ మహబూబ్ వలి, 6వ వార్డు మెంబర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వందేమార్ట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఆలయానికి వెండి వస్తువుల వితరణ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని బందార్లపల్లె సమీపంలో వెలసిన నేల బెలుం భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వెండి వస్తువులను వితరణ చేశారు. అవుకు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన భాచం నాగేశ్వర రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వీరభద్రారెడ్డి సోదరులు, వారి కుటుంబ సభ్యులు ఆలయానికి వెండి ధారా పాత్ర, శఠగోపం సమర్పించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన అంబటి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు అమ్మ వారికి వెండి తొడుగు సమర్పించారు. దాతలు అర్చకులు రవి స్వామికి వెండి వస్తువులు అందజేశారు. కార్యక్రమాల్లో డాక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.



వెండి వస్తువులు అందజేస్తున్న దాతలు

రాష్ట్ర పోటీలకు శాంతిరాం విద్యార్థిని

ప్రజాశక్తి - పాణ్యం

శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగానికి చెందిన విద్యార్థిని బి.నమృత రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు నమృత ఎంపికైందన్నారు. నవంబర్లో నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో నమృత పాల్గొంటుందని చెప్పారు. విద్యార్థినిని కళాశాల ఎండి శివరాం, పీడి చంద్రారెడ్డి, హెచ్ఒడి వీరేష్, సిబ్బంది అభినందించారు.



నమృతను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం : బిసివై

ప్రజాశక్తి - బనగానపల్లె

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే భారత యువజన పార్టీ (బిసివై) లక్ష్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాట్ల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కొండపేటలో దాట్ల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో బీసీవై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీవై పార్టీకి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందన్నారు. త్వరలో బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సభ్యత్వం చేపడతామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సాయి కుమార్, మనోజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డోన్ అభివృద్ధికి ప్రాధాన్యత

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణాన్ని అభివృద్ధి చేయడమే మా ప్రాధాన్యత అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ సప్తశైల.రాజేష్ ఆధ్వర్యంలో రూ.కోటి 70 లక్షలతో పాతపేట,పాత బస్టాండ్ల నందు నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రజల సమస్యలను మంత్రి నేరుగా అడిగి తెలుసుకుని వివిధ అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పాదయాత్ర ద్వారా అన్ని చూసి పరిశీలించి సంబంధిత అధికారులకు నవంబర్ లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు వైఎస్ఆర్ రఫి,13వ వార్డు కౌన్సిలర్ టిఇ.దినేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

హైవే బాధిత రైతులకు న్యాయమైన పరిహారామివ్వాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఆత్మకూరు

కల్వకుర్తి – నంద్యాల 167 కె ప్రధాన జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న బాధిత రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుర్తి – నంద్యాల జాతీయ రహదారిలో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్కు అనుగుణంగా పరిహారం చెల్లించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని కరివేన గ్రామ సమీపంలోని ఆర్డీఓ దాస్కు సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ. రాజశేఖర్ మాట్లాడుతూ కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు 167 హైవే రోడ్డు వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు కొరకు కొత్తపల్లి మండలంలోని కొన్ని గ్రామాలు భూములు కోల్పోయి నష్టపోయారని, ఇంకా కొద్దోగొప్పో మిగిలిన భూము ల్లోనూ హైవే రోడ్డు వేయడం వల్ల మండలంలోని రైతులకు ఉన్న కొద్ది భూములు కోల్పోవడం జరుగుతుందని, రైతాంగం జీవనోపాధి లేకుండా పోతుందని అన్నారు. రైతుల అనుమతి లేకుండా పంట పొలాల్లో తొక్కుకుంటూ సర్వే చేసి రైతాంగానికి నష్టం చేశారని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం గ్రామసభలు జరిపి రైతుల అనుమతితో ధరలు నిర్ణయించి రైతులకు రావాల్సిన డబ్బులు చెల్లించిన తర్వాతే భూములు స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ అధికారులు 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేసి గ్రామసభలు జరిపి రైతుల భూములకు భూముల్లో ఉన్న బావులకు బోర్లకు ప్రైవేట్ మార్కెట్ రేటు పైన మూడు రేట్లు అదనంగా చెల్లించి భూములు స్వాధీనం చేసుకోవాలని కోరారు. లేని పక్షంలో రైతుల భూముల్లో హైవే రోడ్డు వేయకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి వీరన్న, కొత్తపల్లి మండల నాయకులు సంజీవరాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, పాల్గొన్నారు.



ఆత్మకూర్ ఆర్డీవో దాసుకు వినతిపత్రం అందిస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తదితరులు

నూతన సిఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - నందికొట్కూరు



నందికొట్కూరు పట్టణంలోని అర్బన్ సిఐగా నియమితులైన జి.ప్రకాష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట రమణ ఆయనకు స్వా గతం పలికారు. తిరుపతి పోలీస్ స్టేషన్లో సీఐ గా పనిచేస్తూ ప్రకాష్ కుమార్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణ పరిధిలో మట్కా, పేకాట, జూదం, తెలంగాణ మద్యం విక్రయించిన, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తామన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో గౌరు వెంకట్ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్ 12వ ఇంచార్జ్ బంధపు శాంతరాజు నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి అత్యధిక మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి కాకర వాడ చిన్న వెంకటస్వామి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, పాణ్యం వేణుగోపాల్,వడ్డే శీను, శ్రీకాంత్ గౌడ్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలంలోని బాపనంతాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు కావాల్సిన అన్ని అవసరాలకు సచివాలవ్యవస్థ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్, తాసిల్దార్ ఉమాదేవి, వ్యవసాయ శాఖ ఏడిఏ ఆంజనేయులు, జడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మీర్, గ్రామ సర్పంచ్ దరగయ్య, ఎంపీపీ నల్లకాలవ తిరుపాలమ్మ, ఎంపిటిసి శాంతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాల స్వామి, సింగల్ విండో చైర్మన్ సురేష్, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు, టౌన్ జెసిఎస్ కన్వీనర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



సచివాల కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

టిడిపిలో చేరిన కొప్పారపు రవి కుమార్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రముఖ ఆర్యవైశ్య సంఘం నాయకుడు, శ్రీశైల నియోజవర్గ వైఎస్ఆర్ వాణిజ్య విభాగపు అధ్యక్షుడు కొప్పారపు రవి కుమార్, అతని అనుచరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం ఆత్మకూరులోని స్టేట్ బ్యాంక్ వద్ద నుండి రవికుమార్ తన అనుచరులతో భారీ ర్యాలీ నిర్వహించి గౌడ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ గజమాలతో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి వేసి అక్కడి నుండి జగద్గురు మఠం వరకు ర్యాలీ నిర్వహించారు. జగద్గురుమటంలో రవికుమార్ అనుచరులు దాదాపు 100 కుటుంబాలకు చెందిన వ్యక్తులను మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కొప్పారపు రవికుమార్ మాట్లా డుతూ వైసిపిలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి ఆదరణ లేదని, అందుకే టిడిపిలో చేరానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. నియోజవర్గంలో ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు త్వరలోనే తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఆర్యవైశ్య నాయకుడిగా రవి కుమార్ పార్టీలో చేరడం హర్షణీయం అని, రవి కుమార్కు పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తామని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, ప్రముఖ న్యాయవాది గోవిందరెడ్డి గిరిరాజు, పుల్లారెడ్డి, శివప్రసాద్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, టిడిపి పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం బాష, జనసేన పార్టీ నాయకులు అరుణ్ పలువురు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే బుడ్డా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్న కొప్పారపు రవికుమార్, అతని అనుచరులు

జగనన్న సురక్ష ప్రజలకు రక్ష : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

ప్రజాశక్తి - పాములపాడు

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజా ఆరోగ్యానికి రక్ష అని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం పాములపాడు మండలంలోని ఎర్రగూడురు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్థర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో జగనన్న సురక్షకు విపరీతమైన స్పందన వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ రత్న రాధిక, సర్పంచ్ మంగమ్మ బాయ్, ఎంపీటీసీ దర్గా భాయ్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు , మండల వైద్యాధికారిణి నాగలక్ష్మి దేవి, ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, వివిధ శాఖల అధికారులు, మండల వైసీపీ నాయకులు రమణారెడ్డి, నాయకులు బాలేశ్వర్ రెడ్డి, రాజన్న, వేంపెంట సర్పంచి మాణిక్యమ్మ, డైరెక్టర్ రామసుబ్బయ్య, నాయ కులు మాలిక్, జబ్బారు, స్వామి దాసు, అంబన్న తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని సర్పంచు శంకరమ్మ భాయి, ఎంపిపి వీరభద్రుడు, పేర్కొన్నారు. మండలంలోని ముత్యాలపాడు ఒకటవ సచివాలయ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా రఫి,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,నీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్,ఉపసర్పంచ్ ఓబులేస్, హెల్త్ఎడ్యుకేటర్ రత్నాలు,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ, పంచాయతీ కార్యదర్శి దాసు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :**జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నట్లు ఎంపిడిఒ శివరామయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎర్రగుడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో 671 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు. బనగానపల్లె గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాల పట్టణంలోని 11వ వార్డు చాంద్బాడా సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని హరిజనవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు 11వ వార్డు కౌన్సిలర్ ఎస్ఎండి తమిమ్ కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి, మెప్మా భాస్కర్ రెడ్డి, సచివాలయ అడ్మిన్ మక్బుల్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.



నంద్యాల కలెక్టరేట్ : టోకెన్లను అందజేస్తున్న దృశ్యం



దూదేకుల చలో గుంటూరు పోస్టును విడుదల చేస్తున్న దృశ్యం

సింహ గర్జనను విజయవంతం చేయాలి

- దూదేకుల అసోసియేషన్

ప్రజాశక్తి - గడివేముల

గుంటూరులో ఈ నెల 29న హక్కుల సాధన కోసం నిర్వహించే దూదేకుల ముస్లిం సింహగర్జనను విజయవంతం చేయాలని గడివేముల మండల దూదేకుల అసోసియేషన్ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ జమాల్ బాషా, కార్యదర్శి డి. సోఫీ సాహెబ్ కోరారు. మండల కేంద్రంలోని గడివేముల కొత్త బస్టాండ్ దూదేకుల సంఘం కార్యాలయంలో సోమవారం చలో గుంటూరుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకులకు దామాషా ప్రకారం చట్టసభల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మైనార్టీ పదవులలో వర్గీకరణ, దామాషా ప్రకారం దూదేకులకు పదవులతో పాటు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే నూర్ భాషా ముస్లిం కులస్తులకు చట్టసభలలో అవకాశం కల్పిస్తుందో ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు మహబూబ్ బాషా, డి సుభాన్, ఎక్స్ ఆర్మీ జమాల్ బాషా, టీచర్ మహబూబాషా, రైస్ మిల్ జమాల్ బాషా, యువ నాయకుడు యాసిన్ భాష, ఫోటోగ్రాఫర్ చాంద్ బాషా, దస్తగిరి, ఐలన్న, దూదేకుల సోపి సాహెబ్, మహమ్మద్ రఫీ, డిటిడిసి జమాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య డే

ప్రజాశక్తి-నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. తాజుద్దీన్ అధ్యక్షతన ప్రపంచ ఆహార దినోత్సవంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. కళాశాల విద్యార్థులు పిడికెడు బియ్యం కార్యక్రమాన్ని విద్యార్థుల నుంచి అధ్యాపకుల నుంచి సేకరించి వాటిని స్థానిక అనాధాశ్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాలలో స్పెషల్ క్లాసులు నడుపుతున్నటువంటి స్కూల్లపై చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి ప్రేమ్ కుమార్, కే దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని అనేక పాఠశాలలు దసరా సెలవుల్లోనూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నడుపుతున్నా అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల మానసిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పెషల్ క్లాసులు జరుగుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, గంగాధర్, లింగేష్, దిలీప్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్ కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

రైతన్నలను గాలికి వదిలిన వైసిపి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసిపి రైతుల ప్రభుత్వమని చెప్పి రైతులను నిట్ట నిలువునా ముంచిందన్నారు. ఎస్ఆర్బిసి కాల్వ కింద ఆరుతడి పంటలు వేయాలని చెప్పి ఇప్పుడు ఆ పంటలకు కూడా నీరు ఇవ్వడం లేదన్నారు. కాల్వకు విడతల వారీగా కాకుండా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్లక్ష్యం వల్ల దద్దణాల ఎత్తిపోతల పథకం పనికి రాకుండా పోయిందని విమర్శించారు. ఎస్ఆర్బిసి కాల్వకు నీరు వచ్చినప్పుడు దద్దణాల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని వదలకపోవడంతో ప్రాజెక్టులో నీరు లేక భూగర్భ జలాలు ఇంకిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు చెప్పారు. టిడిపి పాలనలో దద్దణాల ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశామనే కక్షతో నీళ్ల విడవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పి పంట చేతికి వచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారని అన్నారు. వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఐదు గంటలు మాత్రమే ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాట్రెడ్డి రాజశేఖరరెడ్డి, టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, పాతపాడు, మిట్టపల్లె సర్పంచులు బెడదల మహేశ్వరరెడ్డి, తులసిరెడ్డి, యాగంటిపల్లి ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి, వెంకటాపురం గడ్డం నాగేశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, కైప రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కేంద్రంలో, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆళ్లగడ్డ సమన్వయకర్త, మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులుగా జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ రెండవసారి ఎన్నిక కావటం పట్ల హుస్సేన్ భాష హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మీ నరసింహ యాదవ్ రెండవసారి ఎన్నిక కావడం పట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ యాదవ్ విద్యార్థి దశ నుంచిఉద్యమ నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేసి, అంచలంచెలుగా ఎదిగారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా, ఎఐసిసి మెంబర్గా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడన్నారు. 2019లో నంద్యాల పార్లమెంటుకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటి చెప్పాడన్నారు. ఇలాంటి కష్టపడే నాయకుడి సేవలు గుర్తించి మళ్లీ రెండవ సారి డిసిసి అధ్యక్షుడుగా నియమించినదుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సోషల్ మీడియా కోర్డినేటర్ సంజీవ కుమార్, షాదీక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు

పల్లె వెలుగు ప్రయాణీకులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-డోన్

అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు డోన్ నుండి కర్నూల్కు పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ బహుమతులను అందజేశారు. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం డోన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికుల సమక్షంలో డ్రా తీయడం జరిగిందని అందులో మొదటి బహుమతిగా డోన్కి చెందిన టి. శకుంతలకు,రెండో బహుమతిగా డోన్కి చెందిన జి.శ్రీదేవికి, మూడో బహుమతిగా వెల్దుర్తికి చెందిన దేవసుం దరంకు బహుమతులను అందించినట్లు తెలిపారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులు టికెట్ వెనకాల పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఉన్న గిఫ్ట్ బాక్స్ నందు వేయాలని కోరారు. అలా వేసిన వారికి ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీయడం జరుగుతుందని డ్రాలో గెలుపొ ందిన వారికి ముగ్గురికి బహుమతులు అందిస్తామని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం కోరారు.



బహుమతి అందిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం శశిభూషణ్

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -ప్యాపిలి

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సరళ దేవి సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ –14, అండర్ –17 బాలికల స్విమ్మింగ్ విభాగంలో వరుసగా కీర్తి, వైశాలి అను విద్యార్థినీలు జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కణపరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి తెలిపారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

మంచినీటి పైపులైన్కు మరమ్మతులు

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - పగిద్యాల

మంచినీటి పైపులైనుకు ఇఒఆర్డి నాగేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి సోమవారం దగ్గరుండి మరమ్మతులు చేయించారు. పగిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన గేటు వద్ద పైపు లేకైంది. ఈనెల 15వ తేదీన పైపులను లీకేజీ నీరు వృధా కలుషితం అనే కథనం ప్రజాశక్తిలో ప్రచురించమయింది. ప్రజా శక్తి కథనానికి స్పందించిన అధికారులు మంచినీటి పైపులైను అధికా రులు దగ్గరుండి చేయించి నీరు వృధా కాకుండా కలుషితం కాకుండా మరమ్మతులు చేయించారు. అధికారులు తక్షణమే స్పందించి పైపులైన్లు మరమ్మతులు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్త చేశారు.



పైపైన్ మరమ్మతులు చేస్తున్న దృశ్యం

కార్మికులకు రక్షణ సామాగ్రి పంపిణీ



పారిశుధ్య కార్మికులకు రక్షణ సామాగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల నగర పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య, వాటర్మెన్, ఎలక్ట్రికల్ ట్రాక్టర్ డ్రైవర్లకు 80 మందికి రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు, రక్షణ సామాగ్రి వస్తువులను నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో చైర్మన్ చలం రెడ్డి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చలం రెడ్డి,కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న పను లను శ్రద్ధగా చేస్తే ప్రజల మన్ననలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది సుజాత, వెంకటేశ్వర నాయక్, రమణ, సిపిఎం కో ఆప్షన్ ఎల్లయ్య, కిరణ్, లక్ష్మీదేవి, నాగ ముని, రామ సుబ్బయ్య, రామాంజనే యులు ,రంగడు వెంకట లచ్చమ్మ ,పద్మావతి, మద్దమ్మ, మరియమ్మ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా పేదలకు ధీమా : సర్పంచి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

వైఎస్ఆర్ బీమా పేదలకు ధీమా అని సర్పంచ్ కాలూరి శ్వేత కుమారి, వైసిపి సీనియర్ నాయకులు కాలూరి ప్రసాద్ అన్నారు. మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన దూదేకుల నడిపి బాష (30) గుండెపోటుతో మరణించడంతో ఆయన కుటుంబానికి సర్పంచ్ కాలూరి శ్వేత కుమారి, వైసిపి నాయకులు కాలూరి ప్రసాద్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వైయస్సార్ బీమా పథకం ద్వారా ఆ కుటుంబానికి రూ.10000 తక్షణ సహాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబము వైయస్సార్ బీమా చేయించుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి అయేషా, సంక్షేమ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలపై కక్ష సాధింపు : టిడిపి

ప్రజాశక్తి -ప్యాపిలి

రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తోందని గడ్డం అంకిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చిన్న సుంకయ్య, రామ్మోహన్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ తమ కార్యకర్త జక్కిరెడ్డి గోపాల్ రెడ్డి దుర్భాషలాడారని అతనిపై ఏకంగా గంజాయి కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదేవిధంగా కొమ్మే మర్రి గ్రామంలో వైసీపీ కార్యకర్తలు తమ కార్యకర్త బోయ రంగస్వామిపై దాడి చేసినా పోలీసులు వైసిపి వారికి ఒకలా, టిడిపి వారికి ఒకలా చట్టాన్ని అమలు చేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర,చల్లా వీర,మల్లికార్జున, కోదండ రామయ్య,ఎస్ కె



మాట్లాడుతున్న టిడిపి నాయకుడు గడ్డం అంకిరెడ్డి

IN THE COURT OF THE PRINCIPAL. JUNIOR CIVIL JUDGE, NANDYAL
ORIGINAL SUIT NO.133/2020

PUNJAB NATIONAL BANK,Nanydal Branch, Kurnool District Represented by its Branch maneger. ...Plaintiff

Vs

Shaik Abdul Ajige alias Shaik Abdul Azeej ...Defendants

SUIT SUMMONS TO DEFENDANT

Shaik Abdul Ajige alias ShaikAbdul Azeej, Slo. Abdul Sattar,H.No.3-128 Jillela village, Gospadu mandal, Nandyal District

Take notice that the plaintiffs bank has filed the above suit against you for recovery of amount of Rs.10,72,369/- due under loan account, and the said case posted on 10-11-2023 for making your appearance. In case of default in appearing on 10-11-2023 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

By court orders.

వాయుదా తేదీ : 10-11-2023

ఇట్లు
M.Siva Sankara Reddy
Advocate,
Nandyal

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE: NANDYAL
O.S.623/2019

Panyam Sreenivasa Reddy. ...Plaintiff

Vs

Jakka Srinivasulu. ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

Jakka Sreenivasulu S/o. Subbarayudu,
Door No.29/178-H8-D-506,
Flat No.506,Krishna Towers,
State Bank Colony,
Nandyal town and District

Take notice that the plaintiff has filed the above suit you for recovery of amount of Rs. 13,29,686/- due under promissory notes, and the said case posted on 06-11-2023 for making your appearance. In case of default in appearing on 06-11-2023 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

By court orders.

వాయుదా తేది: 06-11-2023

ఇట్లు
M.Siva Sankara Reddy
K. Gouri Shankar
Advocates,
Nandyal

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIIL JUDGE, NANDYAL
ORIGINAL SUIT NO.205/2022

Andhra Pragathi Grameenn Bank,
Main Branch, Nandyal, Kurnool
District Represented by its Branch maneger ...Plaintiff

-Versus-

1. Gunnala Venkata Subbareddy
2. Mandla Swami Reddy
3. Mandla Venkata Rami Reddy. ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.2 & 3

2ND DEFENDANT: Mandla Swami Reddy, S/o.Hussain Reddy, Talamudipi village, Midthuru mandal, Kurnool District
3RD DEFENDANT: Mandla Venkata Rami Reddy, S/o. son of Hussain Reddy, NGO Colony, Nandyal, Kurnool District

Take notice that the plaintiff%µ%s bank has filed the above suit against both of you and another for recoveryof amount of Rs.5,63,981/- due under loan account, and the said case posted on 30-10-2023 for making your appearance. In case of default in appearing on 30-10-2023 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

By court orders.

వాయుదా తేదీ : 30-10-2023

ఇట్లు
M.Siva Sankara Reddy
Advocate,
Nandyal

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, NANDYAL
ORIGINAL SUIT NO.546/2020

Andhra Pragathi Grameena Bank,
Nandyal, Rep. by its Branch Manager ...Plaintiff

Vs

Jarripati Venkata Swamy (Died by his L.Rs.)
1) Jarripati Srinivasulu
2) Jarripati Jayamma
3) Jarripati Mallamma
4) muchu Yesudasu. ...Defendants

SUIT SUMMONS TO DEEENDANTS NO.1 T0 3

1st DEFENDANT: Jarripati Srinivasulu, S/o. late Venkata Swamy, Saleem Nagar, Nandyal town and District
2ND DEFENDANT: Jarripati Jayamma' W/o. Late Kannaiah, Saleem Nagar, Nandyal town and District
3RD DEFENDANT: Jarripati Mallamma W/o Late Raju SBI Colony, near Viveekananda Circle, Nandyal town and District.

Take notice that the plaintiffs bank has filed the above suit against both of you and another for recovery of amount of Rs.2,11,754/- due under loan account, and the said case posted on 31-10-2023 for making your appearance. In case of default in appearing on 31-10-2023 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.By court orders.

By court orders.

వాయుదా తేదీ : 30-10-2023

ఇట్లు
M.Siva Sankara Reddy
Advocate,
Nandyal